# తెలుగు జ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

***A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.***



తెలుగు కళాసమితి వనవిహార కార్యక్రమము – ఆగష్టు 26, 1984న – వివరములు 16వ పేజీలో చూడండి.


TFAS
C/O Dr. R.K. JONNADA
77 HILLCREST DRIVE
MORRISTOWN, N.J. 07960


FIRST CLASS

TO:

August 1984 / 4

MATRIMONIAL

WANTED WELL PLACED ANDHRA BRAHMIN BRIDEGROOM FOR A 21 YEAR OLD, WELL ACCOMPLISHED, M.A. LITT., 5'5", FAIR COMPLEXIONED GOOD LOOKING GIRL FROM GOOD FAMILY BACKGROUND.
REPLY TO:
K.V.S. KRISHNA
151 PANAMPILLY NAGAR
COCHIN -16, INDIA.

Toward Friendlier Relations

The Six Most Important Words in English Are
I AM SORRY - PLEASE FORGIVE ME.

The Five Most Important Words in English Are
YOU DID A GOOD JOB!

The Four Most Important Words in English Are
CAN I HELP YOU?

The Three Most Important Words in English Are
WHAT'S YOUR OPINION?

The Two Most Important Words in English Are
THANK YOU.

The One Most Important Word in English Is
YOU.

The One Least Important Word in English Is
I.

... Mr. Madhu Rao
Flushing, NY.

Bhagavathula Charitable Trust (BCT)

The meeting of Bhagavatula Trust under the chairmanship of Dr. B.V. Parameswara Rao was conducted at Parsippany and Ewing Township, NJ on July 8th and July 10th. It was attended by a few well wishers. All were educated the activities of BCT. Those who attended were fascinated and appreciated the work done by BCT in helping the rural community. Dr. Rao returned to his native village, Dimli, after obtaining Ph.D in mineral preparation. Since 1967 he has abandoned his lucrative career and dedicated himself to uplift the rural community. He has conceived and succeeded in implementing a number of programs in his community. These programs are adaptable for any rural village in India. Dr. Rao sent us a number of proposals and several reports about his programs. Another meeting is arranged at the Hindu Temple, 45-57 Bowne St, Flushing, NY 11355 on SEPTEMBER 8, 1984 at 4 P.M. followed by a dance program. You are cordially invited to attend the meeting and learn first hand about BCT'S activities. You can then try whether these programs are useful in uplifting the rural masses in India. May be you become enthusiastic about lending a helping hand to the suffering masses in your motherland. For further information please call: (K.R.)
. Murthy Bhavaraju: (201) 334-4586.

BE ACTIVE & PARTICIPATE IN OUR ACTIVITIES

EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

BEST BUY IN TOWN

J.P. GENERAL GROCERS

86-15 ROOSEVELT AVE.
JACKSON HEIGHTS, N.Y. 11372
(212) 639-6300

*We carry a full range of Indian/Pakistani Groceries and spices. Patak's Pickles. Long Grain Rice. Toordal and many more items.*
*Mail Order accepted.*
*Rent Video Cassettes Dollar a day.*
*Fresh vegetables, records and audio cassettes are available.*

Ample Parking Available.
Open 7 Days 10.00 a.m. to 7.30 p.m.

01845 1284

01845 1284

EVERY DAY IS A SALE DAY

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.

సంపుటి: 1 ఆగష్టు 1984 సంచిక: 8



**Board of Trustees**
**1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

*Secretary*
Mr. Rammohan Ammanamanchi
(201) 251-8326

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

*Literary*
Dr. K.V. Rao
(212) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 251-3945

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



సంపాదకులు: Dr K. Raghunath
(201) 463-0876


## మన మాట:

జూలై 7న యువజనుల కోసం నిర్వహింపబడ్డ పిక్నిక్ ఎంతో బాగుంది. ఆనాడు వచ్చిన వారి కోరికపై, ఉత్తరులలో చర్చించి ఆగష్టు 26న అందరికీ మరొక వనవిహారము ఏర్పాటు చేస్తున్నాము. అందరూ తప్పక రండి. వేసవి కాలం రావడము, త్వర త్వరగా వెళ్ళిపోవడమూ జరుగుచున్నది. ఇక్కడే స్థిరపడ్డ మనం, మన భవిష్యత్తును, మన పిల్లల భవిష్యత్తును కూడా ఆలోచించాలి. మనమందరము కలిసికట్టుగా పనిచేస్తే సాధించలేనిది ఏముంది

వచ్చే సంవత్సరము కార్యక్రమములు:

దీపావళి - నవంబరు 3, 1984
సంక్రాంతి - జనవరి 13, 1984
త్రిమూర్తి దినోత్సవం: ఫిబ్రవరి లేదా ఏప్రిల్‌లో
ఉగాది - మార్చి 30, 1984
Spring festival - మే నెలలో
ఇవే కాక యువజన కార్యక్రమములు

ఇంకా స్థలనిర్ణయం కాలేదు.

పై కార్యక్రమములలో లలిత, శాస్త్రీయ సంగీత, నృత్య విన్యాసములు, చిన్నపిల్లల చేత మరియు పెద్దల చేత నాటికలు, విచిత్ర వేష ధారణ మొదలయినవి ఏర్పాటు చేయవలెనని అనుకుంటున్నాము. ఈ కార్యక్రమములలో పాల్గొనదలచిన వారు నన్ను గాని, శ్రీమతి విజయ చలికొండ (201) 886-4647 గారిని గాని సంప్రదించండి. ఎక్కువ సంఖ్యలో ఈ కార్యక్రమములలో పాల్గొని జయప్రదం గావించండి.

ఇట్లు రామకృష్ణ జొన్నాడ. ur

## వార్తలు:

1. ప్రముఖ వైణిక విద్వాంసులు శ్రీ ఈమని శంకర శాస్త్రిగారు, మృదంగ నిపుణులు శ్రీ ఎల్లా వెంకటేశ్వర రావుగారు అక్టోబరు, నవంబరు నెలలో తానా సాంస్కృతిక సంఘము తరఫున ఉత్తర అమెరికా పర్యటించనున్నారు. వివరములకు: Dr. K.V.Rao (212) 886-4647
2. ఎన్నో సంవత్సరములుగా ఆకాశవాణిలో పనిచేసి మనకు రసవత్తర కార్యక్రమములను సమర్పించిన కవులు, గాయకులు, శ్రీ బాలాంత్రపు రజనీకాంత రావు (రజని) త్వరలో అమెరికా పర్యటించబోతున్నారు.
3. తెలుగుజ్యోతికి రచనలు పంపించండి.

- (కె.ర)


THE EMPLOYEES MOTTO

Before I took this job, I used to drink, smoke and use foul language without any reason at all - NOW I have a reason.



**TAJ MAHAL**
**BOUTIQUE & SUPERMARKET**
4811 Stelton Road
South Plainfield, New Jersey 07080
**201-753-0620**

Opposite Japan Saree Palace, Piscataway, New Jersey

ONE STOP SHOPPING CENTER

Quality Groceries, Telugu Audio Cassettes, More than 90 Telugu Video Movies, Largest Selection of quality sarees at very Competitive Prices.

**HOURS: Tuesday to Saturday 12:00 to 8:30 P.M.**
**Sunday 12:00 to 7:00 P.M.**
**CLOSED MONDAYS**

03845 0884


అట్టమీది బొమ్మ: "గీతోపదేశము" By ప్రశాంత్ కొచ్చెర్లకోట.
"GITOPADESAM" By Prashant Kocherlakota, Wanaque, N.J.

"సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః।"

తా॥ సర్వధర్మములను పరిత్యజించి నన్ను శరణము కోరినయెడల నేను నీ పాపములను పోగొట్టి నీకు మోక్షము కలిగింతును".

Abandoning all Dharmas (of the body, mind and intellect), take refuge in me alone: I will liberate thee from all sins: grieve not."

ముఖచిత్ర కూర్పు: శ్రీ కృష్ణ వేమూరి.

# You have a friend



## FOR YOUR EVERY BANKING NEED

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

DEPOSIT ACCOUNTS
CHECKING ACCOUNTS
-Regular
-Business
Money Market Account
INVESTMENT ACCOUNTS
-Money Market Certificates
-Certificate of Deposit

LOANS
Lines of Credit for
-Individuals
-Business

OTHER SERVICES
-Remittances fund transfers by drafts mail transfersand

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK NY. 10022
PHONE (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY. 11355
PHONE (212) 445-3900

MEMBER F.D.I.C
"OUR SPECIALITY – BANKING BY MAIL"

**For Your Legal Needs in the Tri-State Area**

**RADHIKA S. NAGUBANDI**
**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Laws, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004 (evenings)**


## ఇదీ ప్రేమంటే !

ఏమండీ
ఏమిటండీ ?
చిన్న మాట
చెప్పండి.
అబ్బే మరేం లేదు.
అయితే సరే
అరెరె.... అలా వెళ్తారేం. నా మాట
వినండి.
(చిరునవ్వుతో) ఊ.... చెప్పండి గబ
గబ.
ఓహ్.... నేను.... నిన్ను....మామూలే
మరి.
అదా సంగతి. ఛ.... పోండి.
నిన్ను వదిలి ఎలా వెళ్ళను. నేను
నిన్ను ప్రేమిస్తున్నానోచ్.
అలాగా! ఎంత అదృష్టం. నేను కూడా
అంతే.
ప్రేయసీ !
ప్రియా !
(ఇద్దరూ కలసి) ఆహా..ఏమి భాగ్యమూ.
ఎంతో ఆనందమూ.. అల్లలా....
సరేగానీ ఓనా ప్రేయసీ
ఏవిటి ప్రియతమా?
అడగటం మరిచా. నీ పేరూ?
పేరులో ఏముంది.
చదువూ ?
చదువెందుకు చెప్పు
ఉద్యోగమో?
హా.... అదే ప్రధానమా ?
ఈ దొంక తిరుగుడెందుకు .... కట్నం
ఎంతిస్తావ్ ?
ఏమిటా పిచ్చి ప్రశ్న?
నా బొంద. ఎంతిస్తావో చెప్పేదేముందు
డిమాండా....?
అవును. చెప్పి తీరాల్సిందే.
ఎహె పో
ఛీ పో
నీతో మాట్లాడం నాదే బుద్ధితక్కువ.
నాదీనూ.
ప్రేమట ప్రేమ. సిగ్గులేకపోతేసరి. పోవో
ఫూల్. ఇడియట్
స్కౌండ్రల్ - గెటవుట్.

— జంధ్యాల శరత్ బాబు

చమత్కార శ్రీశ్రీ -
శ్రీశ్రీగారు కొందరు కవి మిత్రులతో కలిసి కాఫీ హోటలుకు వెళ్ళారు. అక్కడ అంతా రకరకాల పదార్థాలకం ఆర్డరిస్తూ శ్రీశ్రీ గారి నుద్దేశించి "మీకూ అట్టేనా?" అని అడిగారు. దానికి శ్రీశ్రీ "అట్లే కానిండు!" అన్నారు చమత్కారంగా
—— వు.సు.శ.

# రుద్రనేత్రం - పెద్దకథ - శ్రీ ఎ. శేషగిరిరావు

చీకటిపడింది.

అడవిలో కొండల మధ్యన చిన్న రైలుస్టేషను.

రెండు రోజులనించి కుంభవృష్టిగా ఎడతెరిపి లేకుండా కురిసిన వాన వెలిసినా ఆకాశం ఇంకా మబ్బుమబ్బుగానే ఉంది. తేమగాలులు వీస్తున్నాయ్. చెమ్మగాలితో మరింత చిక్కబడిన కార్తీకమాసపు చలి వొణికించేస్తోంది.

ప్లాట్ ఫారం నిర్మానుష్యంగా ఉంది.

చంద్రుని వెన్నెల మబ్బుల చాటునుంచి అప్పుడప్పుడూ నీరసంగా పొడగట్టి చీకటిలో పొగలా విస్తరించుకున్న మంచులో జీర్ణించుకుపోతోంది. ప్లాట్ ఫారం చివరన చింతచెట్టు కింద రాక్షసి బొగ్గుతోనూ, పాతస్లీపర్ చెక్కలతోనూ సెగమంట వేసుకుని రైల్వే కూలీలు చలికాగుతున్నారు.

స్టేషను మాస్టరు గదిలోనుంచి ఫోను ఎడతెరిపి లేకుండా మోగుతోంది. నైటు డ్యూటీలో ఉన్న చిన్న మేష్టరు మళయాళీ యాసతో "హళో...." మని వాటిని రిసీవ్ చేసుకుంటున్నాడు.

యార్డులో రైలింజను ఒగరుస్తూ షంటింగ్ చేస్తోంది. పాయింట్స్ మేన్ చేతిదీపం ఊపుతూ రంగులు మారుస్తూ, సిగ్నల్స్ ఇస్తున్నాడు. వేగన్ల కుదుపులాట కప్లింగ్ ల శబ్దాలు, పాయింట్స్ మారుస్తున్నప్పుడు "గ్లిక్! గ్లిక్!" మనే శబ్దాలు చలి కాచుకుంటున్న కూలీలకి సుస్పష్టంగా వినబడుతున్నాయి.

దూరంగా చీకట్లో సిగ్నల్ దీపాలు మెరుస్తున్నాయి.

" ఇప్పుడే ట్రాలీ ఏసుకుని తిరిగొచ్చాం. లైనుగట్టు ప్రక్క నీరు బాగా జమాయించిపోయుంది. కొండల్లో బాగా వర్షం కొట్టినట్టుంది. తూములు, కానాలు తెగనిండిపోయి పారుతున్నాయి. లైను మాత్రం ఎక్కడా దెబ్బతినలేదు. అక్కడక్కడ మెట్లంగి రాయిజారిపోయిన చోట గేంగోళ్ళు పేకింగ్ చేసేశారు. రోజల్లా ట్రాలీ తోసి తోసి రెక్కలు లాగేస్తున్నాయ్" అంటూ చింతచెట్టు కింద మంట కాచుకుంటున్న ట్రాలీమేన్ రంగడు మిగతా కూలీలకి చెప్తున్నాడు.

" హళో'...." చిన్న మేష్టరు గొంతు ........ బ్లాక్ ఇన్ స్ట్రుమెంటు కడకడలు.

" ఈ కేరళ చిన్న మేష్టరొకడూ— అబ్బా.... గొంతుకలో గులకరాళ్ళెట్టుకున్నట్టు ఒకటేగోల" అంటూ సింహాచలం చిరాగ్గా దుప్పటిని మరింత దగ్గరగా కప్పుకుంటూ ప్రక్కనున్న కర్రచెక్కని కాలుతున్న బొగ్గుల మీదికి విసిరి అలా కూర్చొనే ఎడమకాలితో తంతూ ఎగదోసి మంటని రాజేశాడు. కాలుతున్న రాక్షసి బొగ్గుల్లోనించి చిమ్మిన నల్లని పొగ మీదికి లేస్తూ పల్చబడి తెల్లబడుతూ మంచుతెరలా కప్పేస్తోంది. .... తారు వాసన.... ముక్కులు మండుతున్నాయి. దగ్గుకుంటూ, పొగలో మండుతున్న కళ్ళకి చేతులు అడ్డంపెట్టుకుంటూ, చతికిలబడిన వాళ్ళు సర్దుకుంటూ దూరంగా జరిగి కూర్చుంటున్నారు.

"పిచ్చినా కొడకా! తడిసిపోయిన చెక్కేస్తావా" అంటూ ముక్కుచీదుకుంటూ కర్రచెక్కని బొగ్గుల్లో నుంచి బైటికి లాగి దానితోనే బొగ్గుల్ని ఎగదోశాడు రంగడు. రివ్వున చలిగాలి వీచింది. నిప్పులు కణకణమని రాజుకుంటున్నాయి. కాలుతున్న రాక్షసి బొగ్గు సందుల్లోనించి పొగలు, నీలిమంటలు చిమ్ముతున్నాయి. చిట్లుతున్న కర్రచెక్కల్లో నించి ఉవ్వెత్తుగా లేస్తున్న నిప్పురవ్వలు చీకట్లో చింతచెట్టు కొమ్మల్లోకి మిణుగురుల్లా ముసురు కుంటున్నాయి.

మంచు కురుస్తున్న చీకటిలో సెగమంట వెలుగునీడలు. రాక్షసి బొగ్గు వేడి- హాయిగా ఉంది. కబుర్లాడుకుంటున్నారు.

సిగ్నల్ రెక్కవాలిన చప్పుడు-చీకట్లో పచ్చదీవం.

"మెయిన్ లైన్ లో బండొస్తున్నట్టుంది. అనుకుంటూ గేంగ్ మెన్ క్వార్టర్సులో నుంచి చీకట్లోలైను దాటుకుంటూ ప్లాట్ ఫారం గట్టు ఎక్కాడు పెట్రోల్ మేన్ పైడయ్య. ఆరిపోయిన చుట్టని చేతిదీవ ఎత్తిపట్టి, చుట్టని దాంట్లో వెలిగించి, పెదాలతోనే పట్టితిప్పుతూ గుప్పుగుప్పున పొగని నోట్లోంచీ, ముక్కులోంచీ వదిలాడు. బాగా అంటుకున్నాక చుట్టని అలానే వంటితో నొక్కిపట్టి పొగకి కళ్ళు మూసుకుంటూ హేండ్ లాంప్ అద్దంవేసి క్రిందికి దించాడు. చుట్టని ఎడమ చేతిలోకి తీసుకుని మరిరెండు దమ్ములు గట్టిగా లాగి తుపుక్కున ఉమ్మి, మోచేత్తో మూతి తుడుచుకుంటూ ప్లాట్ ఫారం అంతా కలయ చూశాడు. మసిబారిన ప్లాట్ ఫారం లాంతరుచిమ్నీలోంచి గుడ్డివెలుగు పడుతోంది. చిమ్నీమీద చెరిగిపోయిన స్టేషను పేరు అస్పష్టంగా ఎర్రక్షరాలతో కనిపిస్తోంది. స్టేషను మాస్టరు గదిలోంచి దీపం కాంతి ప్లాట్ ఫారం మీద పడుతోంది. దూరంగా సిగ్నల్ దీపాలు ..... ఎరుపు....ఆకుపచ్చ .... వెనకాల విస్తరించుకొనున్న చీకట్లు.

"ఎట్రాపైడయ్యా. పెట్రోలు డ్యూటీ తగిలిందేటి" అన్నాడు రంగడు సెగమంట దగ్గరనుంచి.

"అవునాశె!" అంటూచేతిలో దీపంతో నడుచుకుంటూ మంటదగ్గరికి వెళ్ళాడు. పైడయ్య. నల్లనిఉలు బనీను తొడుక్కున్నాడు. మోకాళ్ళవరకూ కచ్చగట్టిన పంచె మాసిపోయుంది. మెళ్ళో మఫ్లరూ చంకలో చిన్న సంచీ వేలాడుతున్నాయి. పైడయ్య నడుస్తున్నప్పుడు ఊగుతున్న ఆ సంచీలో పటాకీలు (ఫాగ్ సిగ్నల్స్) అప్పుడప్పుడూ టకటకలాడుతున్నాయి.

పైడయ్య సెగ మంటదగ్గర కూర్చున్నాడు. మంట వెలుగు పైడయ్య ముఖం మీద పడుతున్నప్పుడు కణతలమీదఉబ్బిన నరాలు, మెడక్రింద ముడతలుదేరిన చర్మం, మీసాలమీద పొడుచుకొస్తూ జవజవలాడుతున్న చెక్కిళ్ళు జిడ్డుజిడ్డుగా నిగనిగలాడుతున్నాయి. పైడయ్య మరో రెండు సంవత్సరాల్లో రిటైరై పోతున్నాడు. నెరిసిపోయి పీచుదేరిన జుట్టుతోనూ,అలసిపోయి జీరలుతేరిన కళ్ళతోనూ వయస్సు సుస్పష్టంగా కనిపిస్తున్నా, వెడల్పాటి భుజాలు, దృఢమైన కాలిపిక్కలూ కాయకష్టంతో చేవదేరి దిట్టంగానే ఉన్నాయి!

"నువ్వొక్కడివే బయలుదేరావేటి! ఇంకొకదేడీ?"

"నాకూ, రాములుగాడికీ డ్యూటీ ఏసేడు ఇనస్పెట్టరు. ఆ రాములుగాడు పుల్ గా తాగేసి తొంగున్నాడు. ఏట్రా ఇది అంటే "ఈ తూరికి నువ్వు నప్పించేయి మావా" అని కాళ్ళూచేతులు అట్టుకుంటున్నాడు .... దాంట్లో కుర్రలంజికొడుక్కి కొత్త పెళ్లాం .... పోనీ ఇనస్పెట్టరు దగ్గరకెళ్ళి మరొకడిని ఎయ్యించుకుందామంటే, అసలే రాములంటే గిట్టదు కదా! ఆడిమీద మీదికి రాసి ఉద్యోగానికి బొక్కెట్టేస్తాడు - సరే అని నానొక్కడినే బయల్దేరిపోనాను" అన్నాడు పైడయ్య రాక్షసిబొగ్గు మంటకి చుర్రుమంటున్న కాలిమణుకుల్ని చేత్తో రాసుకుంటూ.

"సింహాచలం....ఒరేయ్ సింహాచళం ఎక్కడ్రా?" అని చిన్నమేష్టరు తన గదిలోంచి అరుస్తూ కేకలేస్తున్నాడు.

"ఉండహె! ఈడొకడు" అని మెల్లగా గొణుక్కుంటూ "ఆ....ఆ....వొస్తున్నా బాబూ" అని బిగ్గరగా అక్కణ్ణించి లేవకుండానే చిన్నమేష్టరుకు వినిపించేటట్లు అరిచాడు.

"ఎళ్ళరా! లైన్ క్లియర్ అయిందికదా సిగ్నల్ ఇచ్చేశారు"అన్నాడు పైడయ్య, ఆడు అలాగే అరుస్తాడులెద్దూ. నోట్లో గచ్చకాయ ఎట్టుకున్నట్లు ఒకటే గోల తెల్లవార్లూ అలానే అరుస్తుంటాడు. ఆడు తొంగోడు నాకు తొంగోనియ్యడు. కేరళావోడు. మనిషిమాత్రం చాలా మంచోడు సుమా. అరుస్తాడేగాని, నాను డ్యూటీ ఎగ్గొట్టేసినా, పనిలో తొంగుండిపోయినా అలా అరుస్తూ తిట్టుకుంటూ ఆడి పనీ, నా పనీ అన్నీ ఆడే చేసేసుకుంటాడు గొప్ప చురుకైనోడు" అన్నాడు పోర్టరు సింహాచలం కుట్టిని తెగమెచ్చేసుకుంటో.

ఇంతలో కుక్క ఒకటి స్టేషను వెనకాలనుంచి ఫెన్సింగులోనుంచి దూరి ప్లాట్ ఫారంమీద కుంటుకుంటూ పరుగెత్తుతూ మంటదగ్గరికి వస్తోంది. మంట వెలుగులో దానికళ్ళు చరాలున మెరిశాయి, ఎడంకాలు రైలుక్రిందపడి చిన్నప్పుడే తెగిపోవటంవల్ల సరిగా మోపలేకపోతోంది. మూడుకాళ్ళమీదే కుంటుకుంటూ పరుగెత్తుతోంది.

"నా మాట ఇంది. పారొస్తోంది .... దాదా" అంటూ లొట్టలుకొట్టి పిలిచాడు కుక్కని పైడయ్య. ఆ గొంతు వినగానే ఒక్క ఊపున మనుషుల్ని తోసుకుంటూ, ఒళ్ళంతా ఊపుకుంటూ,ముద్దుగా మొరుగుకుంటూ అమాంతంగా పైడయ్యమీదపడి మారాంచేస్తూ నాకేస్తోంది, "ఉండహె! ఉండహె" అని దాన్ని సముదాయిస్తున్నాడు పైడయ్య. కుంటికుక్క పొగపట్టిన తెల్లకాగితంరంగులో ఉంది కుడి కంటిమీద నల్లటిమచ్చ. అది ఆకలితో చిక్కిపోవడంకంటె బెంగతోనూ, బాధలతోనూ కృశించిపోయినట్లుగా ఉంది. పొదుగులు ఎండిపోయి వేలాడుతున్నాయి.

పైడయ్య దాన్ని సముదాయిస్తూ దగ్గర పడుకోబెట్టుకున్నాడు. అది వెల్లకిలా పడుకుని కాళ్ళతో గీకుతూ పైడయ్యతో ఆడుతోంది. పైడయ్య దాని మెడమీద, చెవుల్లోనూ గోకుతూ బుజ్జగిస్తున్నాడు. అది పైడయ్యకి మరింత దగ్గర దగ్గరగా జరుగుతూ ఒంటిని అంటిపెట్టుకుని మరీ పడుకుంటోంది. ఒకవైపు సెగవేడి, మరోవైపు పైడయ్య శరీరపు వెచ్చదనం మధ్య ఒదిగిపోయిన కుక్క పైడయ్య నిమురుతున్న స్పర్శసుఖంతో మగతగా కళ్లు మూసుకుంటోంది.

"రెండు రోజుల్నించీ సరిగ్గా తిండి కూడాతినటంలేదు. పిల్లలమీద బెంగెట్టేసుకుంద" అన్నాడు పైడయ్య దాని లోతుకుపోయిన డొక్కల్ని చూస్తూ.

"పిల్లలు సచ్చిపోయినాయేటి?"

"లేదురా. మళ్ళీ ఈ యీతపిల్లల్ని కూడా దుమ్మలగొండు ఎత్తుకుపోయింది. ఇది మూడో ఈత. ప్రతిసుట్టూ మూడు పిల్లల్నే ఎడతాది. ఇది కనడం, రోజులు తిరక్కుండానే దుమ్మలగుండ్లో, పెద్ద నక్కలో ఎత్తుకుపోవడం - ఒక్కటి కూడా మిగల్లేదు, అదేటో దాని కర్మ - నాలాగే పిల్లలు దక్కకుండాపోతున్నాయి. చివరిమాట అనేసరికి పైడయ్యగొంతులో తడి ఆరినట్టయింది. పైడయ్యకి నా అన్నవాళ్ళు ఎవరూలేరు. అయిదేళ్ళ క్రితమే పెళ్ళాం పోయింది. అది పోయి రెండు సంవత్సరాలు తిరక్కుండానే ఇద్దరు పిల్లలూ పోయారు. తను ఏకాకిగా మిగిలిపోయేడు. ఆఖరివాడు ప్లాట్ ఫారం మీద ఆడుకుంటూ రైలుక్రిందపడి కాలు తెగిపోయిన కుక్కపిల్ల కనిపిస్తే నెత్తురు కారుతున్నదాన్ని ఆప్యాయంగా ఎత్తుకుని ఇంటికి తీసుకొచ్చి పెంచుకుందామని తండ్రితో మారాంచేశాడు. మిగిలిన ఒక్క పిల్లడి ముచ్చట తీరుద్దామని దానికి కట్టు కట్టి పిల్లడితోసహా దాన్ని, ఆప్యాయంగా

పెంచాడు. దాని కాలు కొండిది కాబట్టి పైడయ్య కొడుకే దానికి "కొండి" అని పేరు పెట్టాడు.

కొండి పెరిగి పెద్దదవుతూ పిల్లల్ని కూడా కంటోంది. దాన్ని తెచ్చిన పిల్లాడు మాత్రం మరి లేడు. తండ్రిని ఏకాకిని చేసేసి 'కొండి' ని విడిచిపెట్టి సుదూర లోకానికి వెళ్ళిపోయాడు. అది తలుచుకుంటున్న పైడయ్యకి కళ్ళు చెమ్మగిల్లేయి పరధ్యానంగా దూరాన చీకట్లోకి చూస్తూ 'కొండి' ని మరింత ఆప్యాయంగా తనివి దీరా నిమురుతున్నాడు.

"బోఁయ్" మని రైలింజను ఓంగ్ర పెట్టినట్లు అరుచుకుంటూ వచ్చేస్తోంది. ఆ అరుపుకి సింహాచలం మనలో పడ్డాడు.

"గూడ్సుబండి-స్టార్టర్ ఇచ్చేశాడు. ఆగదు" అన్నాడు పోర్టరు సింహాచలం చతికిల బడిన వాడల్లా లేచికూర్చుంటూ.

చీకట్లో నుంచి రైలువస్తోంది. హెడ్ లైటు కాంతిలో రైలుపట్టాలు సున్నగా మెరుస్తున్నాయి.ప్లాట్ ఫారం మీదికి బండి వచ్చేసింది. రైలు కమ్ములు ఎగిరిపడుతున్నాయి. ఫీంకరించుకుంటూ శరవేగంతో మెరుపులా దాటిపోయింది. ఆ ఊపుకి ప్లాట్ఫారంమీద చెత్త. ఆకులూ గాలిలో లేచి సుడులు తిరుగుతూ చీకట్లో ఎగురుతున్నాయ్. కొండి అదిరిపడి లేచి ఒళ్ళంతా విదిలించుకుంటూ, చెవులు టపటపమని కొట్టుకుంటూ తిరిగి పడుకుంటోంది.

చింతచెట్టుమీద కాకులు అరుస్తూ లేచాయి.

రైలు శబ్దం రానురాను దూరమౌతోంది. గార్డుపెట్టె వెనకాల ఎర్రదీవం మలుపులో చీకట్లో కనుమరుగయింది.

ప్లాట్ఫారంమీద అంతవరకూ ఆకుపచ్చదీపం ఊపుతున్న చిన్నమేష్టరు కుట్టి దీపం రంగు మారుస్తూ పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ "ఒరేయ్ సింహాచళం . . . బ్లడీఫూల్ . . . బద్మాష్" అని హిందీలోనూ,ఇంగ్లీషులోనూ మళయాళీయాసతో తిట్టుకుంటూ మంటదగ్గరకు వచ్చారు.

సింహాచలం లేచి నిలుచున్నాడు.

"ఒరేయ్ పోర్టరువి నువ్వా? నేన్రా? సువర్" అని హేండ్ లాంప్ ఎత్తి చూపుతూ అడిగేడు.

"ఇళ్ళీ. పొన్నైబాబూ. ఏం కొంప మునిగిపోయింది. వయస్సులో ఉన్న కుర్రోడివి టోకెనందుకుంటే చెయ్యి పీకెట్టేస్తాదేంటి!

"ఈ రోజు టోకెన్ అందుకున్నాను. రేపు ప్లాట్ఫారంకూడా నన్నే క్లీన్ చెయ్యమంటావ్. చల్, ఉల్, పదరా. రేపు నీమీద కంప్లయింట్ ఇచ్చేస్తాను" అని గట్టిగా కోపంగా అందామనుకుని ప్రారంభించి మధ్యలో నవ్వేశాడు. అందరూ నవ్వుకుంటున్నారు. ఇంతలో కుట్టి దృష్టి పైడయ్యమీద పడింది.

"నువ్విక్కడేంచేస్తున్నావ్? ఈళ్ళకి బూతు స్టోరీస్ చెబుతున్నావా ఓల్డ్ బగ్గర్!"

పైడయ్య ముసిముసి నవ్వులు నవ్వుతూ మగతనిద్రలో ఉన్న కుక్కచెవులు గోకుతున్నాడు. చెవి సందులో కందిగింజలాంటి కొణుసు చేతికి తగిలింది. చటుక్కున పీకాడు. కొండి "కంయ్" మని అరిచింది.

"ఫక్ ది హెల్. ఎంత కొణుసురా బాబూ. అసలే బక్కచిక్కింది. ఈ కొణుసులు మిగిలిన దాని నెత్తుర్ని పీల్చేస్తున్నాయ్" అని కుక్కబొచ్చులో అంటుకున్న కొణుసుని మంటవెలుగులో క్షణంసేపు పరీక్షగా చూసి "దీని అమ్మ" అని తిట్టుకుంటూ మంటల్లో పడేశాడు.

"నోరు విప్పితే బాడ్ వర్డ్. బ్లడీ ఓల్డ్ ఫెలో. ఫక్, ఫక్. ఒరేయ్ ఎవడో నిన్ను మర్డర్ చేసేస్తాడు. "మన" పెళ్ళాం దగ్గరకూడా "ఫక్ ది హెల్" అని స్లాంగ్ యూజ్ చేసేవాడు "మన' వైఫ్ చాలా షేమ్ ఫీలయిపోయేది. ఆ వర్డుకి మీనింగు కూడా ఈడికి చెప్పాను. వినడే! ఆడికది హేబిట్ అయిపోయింది. ఓల్డుఫెలో అయిపోయినా బూతులు" అన్నాడు కుట్టి.

పైడయ్య ఆ మాటలు వింటూనే సింహాచలాన్ని ఉద్దేశించి "ఒరే సింహాచలం! ఈ మేష్టరు ఈ స్టేషనుకికొత్తగా వచ్చార్రా! పాపం నెలరోజు లయిందో లేదో మఖూచిఒ కంపడిపోయేడు. అమ్మతల్లి ఒంటినిండా కుండవేసేసింది. తోడు ఎవరూలేరు. గదిలో నేనే కనిపెట్టుకుని గుగ్గిలంధూపం అవీ ఏసేవోణ్ణి. కసింత కనుమరుగైతేసాలు జజ్జరిల్లిపోతూమంచం మీద ఎగిరిపడుతుండేవోడు. ఆడదానిలాగ ఒకటే ఏడుపు అనుకో. కరిత్తమ్మా! కరిత్తమ్మా! అని ఒకటే గోలపెడుతూ పాటపాడినట్టు రాగాలుతీస్తూ అదే ఏడుపు. అమ్మ అమ్మ అంటున్నాడుకదా తల్లిమీద బెంగెట్టేసుకుని బెంబేలెత్తిపోతున్నాడేమో అనుకున్నాను. తరువాత తెలిసిందికదా అది పెళ్లాం పేరని కష్టాల్లో తల్లిని తలుచుకుని ఏడ్చేవోళ్ళని చూశానుగాని పెళ్ళాన్ని తలుచుకుని ఏడవటం నాకు ఎరికనేదు. ఆ అమ్మోరి కలవులకివస్తే చూడు ఈ బాబు ఎక్కడైనా కనిపిస్తాదేమో! దొంగ 'సిక్' కొట్టేసి సెలవుపెట్టేసి తలుపు బిడాయించుకుని జెర్రిగొడ్డు నాగుపాముని చుట్టేసినట్టు పెళ్లాన్ని చుట్టేసుకుని మరి వగలూలేదు రాత్రీలేదు. లఫంలిక్స్లో పడిపోతాడు" చివరి పదాన్ని అర్థంచేసుకుని ఆ జోక్ కి కుట్టితోపాటు అందరూ వికావికలై నవ్వుతున్నారు.

"ఏటిబాబూ మళ్ళీ అమ్మ ఎప్పుడొస్తాది?" అడిగాడు పైడయ్య.

"మళ్ళీ నెక్స్ట్ ఇయర్ హాలిడేస్ కే. ఇప్పట్లోరాదు.

"ఏటిబాబూలోడ్ చేశావేంటి" అన్నాడు పైడయ్య. మళ్ళీ నవ్వులు. కుట్టి చిరుకోపంతోసిగ్గుపడుతూ హేండ్ లేంప్ తో కొట్టబోతున్నట్లు ముందుకు వచ్చాడు.

'కంయ్' మంది కుక్క-మరో కొణుసుని పీకి మంటల్లో విసిరాడు పైడయ్య.

"నేను స్మాల్ పాక్స్ తో సఫరవుతూంటే నాకు ఈడు వచ్చి బూతు స్టోరీస్ చెబుతూ ఉండేవాడు. బట్టలువిప్పుకొని బాత్ రూమ్ లో నీళ్ళు పోసుకుంటున్న దొరసాన్ని ఎప్పుడైనా చూశావా? అని అడిగాడు. దాని బేర్ బాడీని డిస్క్రైబ్ చేసేవోడు. నేను పెయిన్ తో చచ్చిపోతుంటే ఈడు పని చేసిన డ్రైవర్ పీటర్సూ. ఆడి పెళ్ళాం లవ్ మేకింగ్ ఎలా చేసుకునేవారో చెప్తుండేవాడు. ఓల్డయిపోయినా సెక్సీ ఫెలో ..." "మొదట్లో ఆ పీటర్స్ దగ్గర ఈడు ఇంజన్ క్లీనర్ గా పనిచేసేవాడట. ఆ దొర దగ్గరే బూతుతిట్లునేర్చుకున్నాడు. కోపం వస్తే ఈణ్ణి ఆ దొర తెగ తన్నేవాడట." అన్నాడు సింహాచలం.

"తన్నడమంటే ఇలాగలాగ? చేతికి ఏది దొరికితే దాంతో కొట్టేసేవోడు...... మనస్సు.... ఎన్న.... ఎన్నపూసనకో, ఆ దొర చేతికి ఎముక లేదు, చేతికి ఎంత దొరికితే అంత జేబులో నుంచితీసి ఇచ్చేసేవోడు. దబ్బంటే కేరేజాట్. ఆ బాబు ఎక్కడున్నాడోగాని సెమ్యేత్తి దండం పెట్టాలి....ఉన్నాడో చచ్చిపోనాడో....... కోపమా! ఉపద్రం నోరిప్పితే 'ఫక్ ది హెల్' పెళ్ళానికీ, నాకూ, ఇంజనికీ, అగ్గికీ ఒకటేమిటి అన్నిటికీ 'ఫక్ ది హెల్' అని తిట్టేవాడు." అన్నాడుగతాన్ని నెమరువేసుకుంటూ. మంటల మీదనుండి చీకట్లోకి శూన్యంగా చూస్తూ. బొగ్గకి దూరంగా ఆకాశం మెరిసింది.

"వర్షం రాదు ? కదా.... మెరుస్తోంది" అన్నాడు పైడయ్య.

"రాదులే మేఘాలు తేలిపోతున్నాయి" అన్నాడు రంగడు.

"నో-నో- ట్వంటీపోరవర్సు హెవీ రైన్స్ అని రాడార్ మెసేజ్ వచ్చింది. పైడయ్యా! లైను మీద పెట్రోలు డ్యూటీకి వెళ్తున్నావా? వెళ్ళు.... పద్నాలుగో నంబరు కల్వర్టు దగ్గర ఎవర్తో ఆడది సూనయిడ్ చేసుకుంది.... ఘోస్ట్ అయి తిరుగుతుందట!"

"ఫక్ ది హెల్" అన్నాడు పైడయ్య మళ్ళీ అందరూ నవ్వులు.

"నన్ను జోక్ చెయ్యడం ఈడికిసరదా బ్లడీ ఓల్డ్ బగ్గర్. అయితే ఈడు లేకపోయుంటే నేను స్మాల్ పాక్స్ తో అనాడే డైడయి పోయుందును. నేను కరాబు చేసేసిన బట్టలు, దుప్పట్లు ఆడే ఉతికేవాడు. రియల్లీ ఎ గాడ్. నన్ను జస్ట్ లైక్ మై ఫాదర్ లా సర్వ్ చేసేడు." అన్నాడు కుట్టి చెమరుస్తున్న కళ్ళని కాస్సేపు మూసుకుంటూ.

స్టేషన్ రూంలో ఫోన్ రింగవుతోంది.

"ఫోను. పద. పద" అంటూ కుట్టి సింహాచలాన్ని వెంటబెట్టుకొని గబగబ బయలు దేరాడు.

'చిన బాబూ! టైమెంతయుంటుంది.' అడిగాడు పైడయ్య. నడుస్తూనే చేతిదీపంలో వాచీ చూసి" పదిన్నర కావస్తోంది" అని చెప్పి హేండ్ లాంప్ని సింహాచలానికి అందించి ఇద్దరూ చీకట్లో గబగబా నడుచుకుంటూ వెళ్ళిపోయారు'

"ఇక నేను ఎల్లాల, టైము దాటిపోతుంది..' అని లేచి నిల్చుని సర్దుకున్నాడు పైడయ్య. సంచి భుజానికి తగిలించుకుంటున్నప్పుడు దాంట్లో పటాకీలు గలగల లాడాయి. ఆ చప్పుడికి కుక్క లేచి ముందు కాళ్ళు చాచి, ఆవలించి వళ్ళు విరుచుకొంటూ పైడయ్య వైపు పరీక్షగా చూసింది.

"స్టేషన్ రూంలో ఫోను మోత 'క్లిక్ మని ఆగిపోయింది..... 'హలో' కుట్టి గొంతు-

సెగమంట దగ్గర ఇద్దరు కూలీలు మాత్రమే మిగిలారు.

ఎల్లాన్రా. రాములు గాడు నాతో రాలేదన్న సంగతి ఎవరితోనూ చెప్పకండేం! ఇనస్పెట్టరు చెవిన పడిందంటేగొడవయిపోద్ది." అని లాంతరు తీసుకోని బయల్దేరారు. కుక్క కూడా 'కుంయ్' 'కుంయ్' మంటూ మారాం చేస్తూ వెంబడించింది. పైడయ్య గసరినా వినడం లేదు.

"చలిలో సస్తావే....నా వెంట ఎందుకే నిమ్మళంగాతొంగోకుండాను." అని దాన్ని వెంటబెట్టి తోలుతున్నాడు. అది పారిపోయినట్టే పారిపోయి మళ్ళీ కాళ్ళకి అడ్డం పడుతోంట.

"అది మగాగదు. నీతో కూడా పారొస్తాది..... తీసుకెళ్ళరాదా తోడుంటుంది" అన్నాడు రంగడు మంట దగ్గర్నించి.

'అసలే తిండి లేదు. దానికి తోడు సొట్టది. నడవ లేదు. ... సరే నీ కరమ! రా ' అని చిరాగ్గా కుక్కని కసురుకుంటూ నడిచాడు,

చేతి లాంతరుతో పైడయ్యా, వెనకాల కుంటు కుంటూ కుక్క సెగమంటవెలుగులోంచి చీకట్లో ప్లాట్ఫారం మీద నడుస్తున్నారు. స్టేషన్ మాస్టర్ గది దాటుతున్నప్పుడు. రూంలో నుంచి పడుతున్న వెలుగులో దూరంగా చీకట్లోకలిసిపోతున్న నీడల్లా కనిపిస్తున్నారు.

"ఒక్కడే బీటుకి పోతున్నాడు. భయం లేదా ఇంత చీకట్లో" అన్నాడు మంట దగ్గర గేంగోడు.

"ఆడికి భయమా! మొండోడు. ఎన్నిసార్లు ఒక్కడే ఎల్లేడో. లైనువోలు మొత్తం మీదున్న కానాలు, తూములు కంబాలు. చెట్లు, తుప్పలు అన్నీ ఆడికి ఎరికే- నిద్దట్లో కూడా లెక్కట్టేసి చెప్పేగలడు. పది సంవత్సరాలనుంచీ ఈ లైను మీదే తిరుగుతున్నాడు." అన్నాడు రంగడు.

పైడయ్య కుక్కతో ప్లాట్ఫారం చివరన గట్టు దిగాడు. సెగమంట వేడిలోంచి వచ్చిన శరీరం బయటి చలికి తట్టుకోలేకుంది. మరింత చలిగా అనిపించింది. మఫ్లర్ తీసి తలకు చుట్టుకున్నాడు.

చుట్ట వెలిగించి రైలుపట్టాలప్రక్కన నడుస్తున్నాడు.

వెలుగులోంచి చీకట్లోకి రాగానే మరింత చీకటి అనిపించినా రానురాను చీకట్లకి చూపు సర్దుకుంది. ఆరైలుమార్గం పైడయ్యకి కొట్టిన పిండి. అంచేత చేతి

లాంతరు వెలుగులో సిగ్నల్ తీగల్ని దాటుకుంటూ చీకట్లో తడుముకోకుండా నడుస్తున్నాడు. కేబిన్ దగ్గరకు రాగానే లోపల్నించి ఆయిలు. గ్రీస్‌వాసనలు గుప్పున కొట్టాయి. కేబిన్ కిటికీలోంచి దీపం వెలుగు పడుతోంది. కిటికీలోంచి కేబిన్‌మేన్ పైకి తలపెట్టి కేబిన్ దాటుతున్న పైదయ్యని పలకరించాడు.

కుక్క అడ్డంగా ఉన్న సిగ్నల్ పాయింట్స్ మీదినుంచి ఎగిరి దాటబోతూ చీకట్లో తీగల్ని తన్నుకుని తూలిపోతూ తమాయించుకుంది. తీగలు ఒక దాన్నొకటి కొట్టుకుంటూ రాసుకుంటూ "జింగ్" "జింగ్" మనే శబ్దం తరంగాలుగా ఆ నిశ్శబ్దంలో తేలిపోతోంది. ఆ శబ్దానికి బెదిరిపోయిన కుక్క పైదయ్యని దాటుకుంటూ ముందుకువచ్చి లైటు వెలుగులో కుంటుకుంటూ పరుగెత్తుతోంది.

కాళ్ళకి చెప్పులు లేవు పైదయ్యకి. మెట్లంట రాళ్ళమీద నడకకి అలవాటుపడ్డ అరిపాదాలు మోటుదేరి కాయకాసినట్టుగా దృఢంగా ఉన్నాయి. నడుస్తున్నప్పుడు ఎగుడు దిగుడుల్లో పాదాలుతొట్రుపడదం లేదు. మనిషి లావుగా లేకపోయినా భూమి మీద పాదాల చప్పుడు స్పష్టంగా వినిపిస్తోంది.

రానురాను సిగ్నల్ దీపాలు చీకట్లో ఎర్రగా మెరుస్తూ దూరమవుతున్నాయి. దూరంగా స్టేషనులో దీపం, కేబిన్‌లోని వెలుగు అప్పటికే చాలా దూరంలో నడుస్తున్న పైదయ్యకి చిన్నవౌతూ కనిపించి లైను మలుపు తిరగడంతో కనుమరుగయ్యాయి.

డిస్టెంటు సిగ్నిల్ కూడా దాటాడు. అడవి ప్రారంభమయింది. రైలు లైను లోయలో ఉంది. చుట్టూ కొండలు. దట్టమైన అడివి. దారి పొడవునా కొండ వాగులమీదనుంచి గట్లు, వంతెనలు; కొండలమధ్య నుంచి కటింగులులోనుంచీ మెలికలు తిరిగిన రైలు లైను విస్తరించుకుంది.

రైలు గట్టుకిరువైపులా వల్లంలో జీబుగా పెరిగిన చెట్లలోనుంచీ లోయల్లో నుంచీ రేగిన గాలులు దూసుకుంటూ వీస్తున్నాయి.

ఆకాశం తెరిపిస్తున్నా, కొండలమధ్య అడవిలో చిక్కుకున్నగాలులు తేమతేమగా ఉన్నాయి. పైదయ్య లాంతరు కాంతిలో లైనుని పరీక్షిస్తూ నడుస్తున్నాడు. రైలు గట్టు ప్రక్కకాలిబాట మరీ ఇరుగ్గాఉన్నా కానాలు దాటవలసివచ్చినా, పట్టాలు ఎక్కి నడుస్తున్నాడు. ఆకాశంమీద అక్కడక్కడ చుక్కలు పొడుస్తున్నాయి.

పైదయ్య నడుస్తున్నాడు. మనస్సులో ఆలోచనలుపరుగుగెత్తున్నాయ్. "ఇకమరో రెండు సంవత్సరాలు నడుస్తాను. తరవాత రిటైరై పోతాను...." ఆలోచనలోపడ్డాడు. "బ్రతుక్కేమీ ఫరవాలేదు. ఒంటరివాడిని పించినీ చాలు. ఆ డబ్బు ఇస్తే ఎవరైనా చూస్తారు. ఎటొచ్చి ఒటీలులో తిండిపెట్టినట్టు పెడతారు. ముసిలి కాలంలో కాలూ చెయ్యీ పట్టడానికి తోడెవ్వరూలేరు" అనుకున్నాడు. పెళ్ళాంజ్ఞాపకం వచ్చింది. "దేవుడు దాన్నితీసుకుపోయాడు. ముసిలి కాలంలో ఇలా వంటరిగా సచ్చిపోమ్మని నన్నొగ్గేశాడు" గుండెల్లో దేవినట్టయింది.

"పోనీ కుర్రపాపదైనా మిగిలాడు కాదు "అప్రయత్నంగా చుక్కవెలుగులో కనిపిస్తున్న కొండల్లోకి చూశాడు. వెంట నడుస్తున్న కుక్క తుమ్మింది మంచులో రొంపచేసినట్టు. ఆలోచనలోంచి తేరుకుని స్థిమితపడ్డాడు. 'బహుశా వంటరిగా ఉండడంవల్ల ఇలాంటి ఆలోచనలు వస్తున్నాయనుకున్నాడు. పాత సంగతులు ఆలోచించడంవల్ల దిగులు తప్ప మరేవీలేదనుకున్నాడు. అలాంటి ఆలోచనల్ని ఆలోచించకూడదని కూడా అనుకున్నాడు. రేపటి గురించి కూడా ఆలోచించి బెంగపెట్టేసుకోడం మంచిది కాదనుకున్నాడు. "ఏమిటయితే అదే కానీ నేనా అలక్ నిరంజన్ గాణ్ణి...." ఫక్ దిహెల్" అని అనుకున్నప్పుడు ఫక్కున గట్టిగానే నవ్వేడు. తనలో తానే నవ్వుకుంటున్నందుకు మళ్ళీ నవ్వొచ్చింది. అప్పుడు పీటర్సు దొర, కుట్టిమేష్టరు గుర్తుకొచ్చారు చిన్న సరదాలాంటిది కలిగింది.

"పక్ దిహెల్" అని గట్టిగా అరుస్తూ పకపక మని నవ్వేడు. ఆనవ్వు కొండల్లో ప్రతిధ్వనిస్తూ మార్మోగింది. కొండల్లో అణగారిపోతున్న నవ్వుల్ని వింటూ నడక సాగిస్తున్నాడు.

అడవి చిక్కబడుతోంది. చిమ్మటలు "గీ" పెడుతున్నాయి. రిట్టమానుచెట్టు దాటుతూ ఉంటే, మూడు సంవత్సరాల క్రితం పట్టపగలు అక్కడ గేంగోడిని పెద్దపులి ఎత్తుకుని అడివిలోకి పారిపోతూంటే, ఆడి అరుపులు అడివిలో చాలా దూరం వరకూ వినిపించాయి. అక్కడ పనిచేస్తున్న పైదయ్య కూడా విన్నాడు. ఆ ఆర్తనానాలు జ్ఞాపకంవచ్చి బరువెక్కిన హృదయంతో నడుస్తున్నాడు.

ఇప్పుడు పులుల భయం లేకపోయినా ఎలుగుబంట్లభయం ఉంది. అక్కడక్కడ ఎలుగుబంట్లు బీ..గేంగోళ్ళని, పెట్రోల్‌మేన్‌లని అదపదడపా మీదపడి బకిరేస్తుంటాయ్. ఈ అడివిలో దివిటీ వెలిగించి తీసుకెళ్ళాల్సిందనుకున్నాడు దివిటీ ఉంటే జంతు భయం ఉండదు.

రైలు లైను కటింగులోనికి ప్రవేశించింది. పైదయ్య కటింగులో అడుగుపెట్టగానే కటిక చీకటి ఆవరించింది. చీల్చిన కొండలోనించి వందగజాల పొడుగున పట్టాలు విస్తరించుకుని ఉన్నాయి. ఇరువైపులా ఎత్తైన కొండ గోడలు బాగా చెయ్యిచాస్తే తగిలేటట్టు భ్రాంతికలిగించేటంత ఇరుకుగాఉన్నాయి. చేతిలాంతరు వెలుగులో పట్టాలమీదనించి నడుస్తున్నాడు కటింగులో. ఆకాశంమీదికి తలెత్తి చూశాడు. ఆకాశంవైపు తెరుచుకున్న చీకటి ద్వారాల్లా ఉన్నాయి కొండ శిఖరాలు. ఆకాశంలో అక్కడక్కడ ఒకటి రెండు చుక్కలు చలిలో ఒణుకుతున్నట్లు మిలమిలలాడుతున్నాయి.

పైదయ్య అలికిడికి కాబోలు కొండ గోడలకి వేలాడుతున్న గబ్బిలాలు లేచి చీకట్లో దేవుళ్ళాడుతున్న దెయ్యపు పిల్లల్లా కటింగ్‌లో అస్తవ్యస్తంగా ఎగురుతున్నాయి. వెనకాల కుంటుకుంటూ చీకట్లో తడుముకుంటూ తనని సమీపిస్తున్న కుక్కని దగ్గరగా పిలిచి ఒకరినొకరు రాసుకుంటూ చీకట్లో కటింగు దాటుతున్నాడు. (ముగింపు పై సంచికలో)


• 3 LOCATIONS • CALL FOR HOURS

AMERICA INDIA TRADERS INC.

INDIAN GROCERIES

ISELIN HOURS

MON.-FRI. 3:30-8

SATURDAY . . 11-5

SUNDAY . . . . 11-5

WE CARRY SHAMIANA SWEETS FOR PARTIES!

Sign Of Quality Products

**NEWARK**
799 SANFORD AVE.
NEWARK, N.J. 07106
(201) 374-7878

**NEW YORK**
139 DIVISION ST.
OFF CANAL STREET
NEW YORK, N.Y. 10002
(212) 349-6378

**ISELIN**
1355 OKATREE RD.
ISELIN, N.J. 08830
(201) 283-2142

038450285

## కూచిపూడి నృత్యప్రదర్శనలు — ఒక అభిప్రాయము

తెలుగు వారు మనది అని నిస్సంకోచముగా చెప్పుకోదగ్గ కళ, కూచిపూడి నాట్యకళ. ఆంధ్ర దేశములో కృష్ణాజిల్లాలోని కూచిపూడి గ్రామములో ఆవిర్భవించి, సిద్ధేంద్ర యోగి వారిచే రచింపబడి, పరిణతి చెందిన యీ నృత్య విధానపు పునాదులు క్రీ.పూ. 300 సంవత్సరము నుండే కలవని ప్రతీతి. క్రీ.శ. 600 - 800 సంవత్సరముల మధ్యలో యావదాంధ్ర ప్రాంతమును పరిపాలించిన శాతవాహన రాజుల పోషణలో యీ నృత్య విధానము, నృత్య నాటక ప్రదర్శనలుగా రూపొందినవి. మధ్యయుగము నాడు ఈ నృత్యములు, "శివలీలలు", "యక్షగానములు" గా ప్రదర్శింపబడుచుండెడివి. ఆతరువాత "భాగవతమేళములు" గా ప్రసిద్ధి చెందినవి. లయానుగుణముగా ఒక పాట ననుసరించి మలచబడ్డ నృత్యములను "శబ్దము" అంటారు. జయదేవుని అష్టపదులు, నారాయణతీర్థుల తరంగములు, క్షేత్రయ్య పదములు యీ కోవలోనికి చెందినవే. భరతుని నాట్యశాస్త్రము ననుసరించి రచింపబడ్డ ఈ నృత్యరీతులలో అభినయము, భావము ముఖ్యమైనవి. నవరసములకు ప్రాముఖ్యత హెచ్చు. ప్రతి కదలికలోనూ లయ, భావ, రసములు ఉట్టిపడుతూంటాయి. సత్యభామ అతిశయము, రుక్మిణి భక్తి భావము, కృష్ణుని ప్రణయలీలలు, ఒక్క నర్తకుడు చూపగలగాలి. ఎన్నో సంవత్సరముల అభ్యాసము, సాధన, ఏకాగ్రత లేకుంటే ఈ అభినయము చాలా కష్టము. ఇటువంటి జీవకళను పునరుద్ధీకరించి, పెక్కు విద్యార్థులకు శిక్షణనిచ్చి, వారిని కళాకారులుగా తయారు చేసి, భారత దేశములోనే గాక ఇతర దేశములలో కూడా యీ తెలుగు కళావ్యాప్తికై కంకణం కట్టుకున్న మహామనీషి ఆచార్య వెంపటి చిన్నసత్యం గారు. ఆయన మద్రాసులో స్థాపించిన కూచిపూడి ఆర్ట్ అకాడెమీలో కేవలం ఈ నృత్యము మీది అభిమానంతో ఎంతో మంది విద్యార్థులు ఈ విద్యనభ్యసిస్తున్నారు. ఆనాటి గురుకుల ఒరవడిలో నడుపబడుచున్న ఈ అకాడెమీ దినదిన ప్రవర్ధమానము చెందుతున్నది. రోజూ 12 గంటలపాటు అకాడెమీలో శిక్షణ జరుగుతూ వుంటుంది. విద్యార్థులు తమతమ ఉత్సాహమును బట్టి రోజుకు ఎన్ని గంటలయినా ఇక్కడ సాధన చేయవచ్చును. ఇటువంటి అకాడెమీలను పలుచోట్ల స్థాపించి ఈ కూచిపూడి నృత్యమును పైకి తీసుకురావలెనన్నది ధ్యేయం శ్రీ సత్యం గారిది. ఆయన ఎన్నో నాటకలకు నాట్యరీతులు నిర్ణయించి, శిక్షణనిచ్చి, ప్రదర్శింపజేశారు. మొన్న ఏప్రిల్, మే, జూన్, జూలై '84 నెలలో అమెరికాలో 28 మంది కళాకారులలో కలిసి శ్రీనివాస కళ్యాణము, చండాలిక, కళ్యాణ రుక్మిణి, శ్రీకృష్ణపారిజాతము మొదలగు నృత్యనాటకలు, ఇతర నృత్యములను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు ఒక్క తెలుగువారిచేగాక, ఇతర భారతీయుల, అమెరికన్ దేశస్థుల ప్రశంసలనందుకున్నాయి. ఇంతమంది కల యీ ట్రూపు అమెరికాలో పర్యటించడం ఇదే మొదటి సారేమో! ఉత్తర అమెరికా తెలుగు సంఘము, పిట్స్‌బర్గ్ శ్రీ వేంకటేశ్వర దేవాలయము కలిసి ప్రతిపాదించిన యీ పర్యటన అన్నిరకములుగా విజయవంతమయినది. ఈ పర్యటనానంతరము శ్రీ చిన్నసత్యంగారు, ఆయన శిష్యురాలు శ్రీమతి బాలతో కలిసి పిట్స్‌బర్గ్‌లోనూ, న్యూజెర్సీలో సమ్మర్‌సెట్‌లో రెండు నెలల పాటు సుమారు 40 మంది విద్యార్థులకు శిక్షణ యిస్తారు. భవిష్యత్తులో కూడా యిలాగే శిక్షణ నివ్వగలనని కూడా అన్నారు. ఈ సదవకాశమును ఉపయోగించుకోవడం మన కర్తవ్యము. ఈ కళావ్యాప్తికై చేయూత నివ్వడం మన ధర్మం. ఎన్నో సంవత్సరముల, మహానుభావుల చరిత్ర కలిగిన ఈ నాట్యకళను రక్షించడం మన బాధ్యత. ఎన్నో ఒడిదుడుకులకు లోనై, అవిరామముగా ప్రయాణం చేసి, యావత్ అమెరికా దేశములో రెండు నెలలలో 47 ప్రదర్శనలిచ్చి మనలనందరినీ ఆనందపరచిన కూచిపూడి నాట్యబృందము, శ్రీ వెంపటి చిన్నసత్యం గారు చరితార్థులు. ఇలాగే ముందు కూడా యిలాంటి అవకాశములు లభిస్తవనే ఆశిద్దాం.

— [illegible]

### ఈ పర్యటనలోని కొన్ని High lights

పర్యటన కాలం - 4/21/84 - 7/7/84 మొత్తం పర్యటన రోజులు - 78 (1872 hours

Total number of performances - 47 (282 hours) — శ్రీనివాస కళ్యాణం - 20, చండాలిక - 5, కళ్యాణ రుక్మిణి - 4, Variety dances - 17, శ్రీకృష్ణపారిజాతము - 1.

Total distance travelled - 12,204 miles (282 hours)

29% of the time the troupe was either performing or travelling.

Other statistics Total number attended - approximately 11,700 people.

Between 4/21/84 - 6/24/84

Total Days - 65 (1560 hours)
Distance travelled - 11,448 miles (229 hours)
Performances - 44 (264 hours)
32% spent in travel and performances

Between 6/9/84 - 6/20/84

Total Days - 12 (288 hours)
Distance travelled - 2735 miles (55 hrs)
Performances - 12 (72 hours)
44% of time in travel and performances

## TELUGU JYOTHI'S 20 QUESTIONS

In this section interesting, intriguing, and sometimes tricky questions are asked to challenge your wits and knowledge. Please don't feel bad, if you can not get all right answers in the first attempt !

K. V. R.

1. How many plays and dramas did Shakespear compose ?
2. In none of the Shakespearean dramas and plays, there was any mention of America, except in one - Which one is that ?
3. Can you sit on ostrich's egg without crushing it ?
4. What is the height of Niagara Falls ?
5. Gustav Eiffel engraved and designed the world famous Eiffel Tower of Paris. He designed and engraved another equally famous structure. Which one ?
6. What was real last name of Lenin ?
7. You know Christopher Columbus is an Italian. From what city does he come ?
8. Which one of the 'Great Lakes' is entirely within US territory ?
9. Who wrote "The Health of Nations is more important than the Wealth of the Nations" ?
10. What are 'Miranda Warnings'?
11. When was the battle of Waterloo fought ?
12. Which four states of USA meet at a single point ?
13. Erie Canal connects two cities and two waterways. What are they ?
14. What was the common name used for ordinary people of Rome and what was the common name used for ruling people of Rome ?
15. Hottest place in USA ?
16. America itself is called as 'Land of Opportunity'; but there is one state of USA which is called "Land of Opportunity" which one ?
17. Where is Mount Rushmore ?
18. Who are the two people who went as a delegation to Paris to make peace with Britain and conclude the American War of Revolution ?
19. Which American Army General said "War is Hell" ?
20. Who said "I came, I saw, and I conquered" ?

Answers on page no. 15

## Report on the Picnic on July 7, 1984

The picnic at Bear Mountain Park, New York, organized by the Telugu Association of youths was a grand success. The park contained many facilities such as rollerskating, Row boating, hiking, swimming, a mini zoo, baseball fields, basket ball courts and plenty of bike paths. The picnic was thoroughly enjoyed by more than 20 youths and a few families. We played a number of games, told a lots of stories, hiked a small hill and lost our way - only to be rescued later by others. The weather was beautiful and we made lots of friends. For those who missed this lovely opportunity, Telugu Fine Arts Society is arranging another picnic at the same place on August 26, 84. This time it is for the youths and the families. Please do not miss this time. We also played baseball game and badminton championships. The winner will be announced in the next issue. See you on August 26th:

Sincerely: TAY Executive Committee: Madhu Jonnada, Laxmi Rao, Usha Raghunathan, Madhavi Manduru, Kalyani Mohan

శ్రీరంజని రాగము - రూపకతాళము

పల్లవి ॥ సొగసుగా మృదంగ తాళము జతగూర్చి నిను చొక్కజేయు
ధీరుడెవ్వడో ॥సొగసు॥

అనుపల్లవి ॥ నిగమ శిరోర్థము గల్గిన నిజ వాక్కులతో స్వరశుద్ధముతో
॥సొగసు॥

చరణం ॥ యతి విశ్రమ సద్భక్తి విరతి ద్రాక్షరస నవరస
యుతకృతిచే భజియించే యుక్తి త్యాగరాజుని తరమా రామ
॥సొగసు॥

"వేదాంత సారం (నిగమశిరః+అర్థము) కల్గినట్టి స్వతస్సిద్ధమైన (నిజ) పద జాలంతో, శుద్ధమైన స్వరంతో, యతి, ప్రాస, విరామస్థానము [విశ్రమము, విరతి] మొదలైన ఛందోధర్మాలను పాటిస్తూ, సులభగ్రాహ్యమైన రీతిలో (ద్రాక్షరస) నవ రసాలనూ చొప్పించి రచించిన కృతికి మద్దెల తాళాన్ని జోడించి, సద్భక్తితో నిన్ను కీర్తిస్తూ, నీకే అందాన్ని తెచ్చి పెట్టగల యుక్తి నాకు లేదు. అటువంటి నేర్పరి ఎవరో గాని, ఆయన కోసం వెదకుతున్నాను

కీర్తనకు కావలసిన మౌలికాంశాలను తెలిపే 'లక్షణకృతి' ఇది.

రచన అనేది స్వంతమై ఉండాలి కాని, మరొకరిని అనుకరించకూడదు (కాపీ కొట్టకూడదు) అనేది నైతిక నియమం. ద్రాక్షపాకం, కదళీపాకం, నారికేళపాకం అనే మూడు విధాలైన కవిత్వంలో, సులభగ్రాహ్యమైన ద్రాక్షపాకాన్ని ఎన్నుకుంటే వాగ్గేయ కారుడి కృషి ఫలిస్తుంది.

యతి ప్రాసలు రెండింటినీ పూర్తిగా తెలుగువాళ్ళు, తమిళులు మాత్రమే (ప్రాచీన కవిత్వంలో) పాటించారు. పద్యాలలోనేగాక కీర్తనల్లోను, భజనల్లోనూ, తత్త్వాలలోనూ కూడా ఈ విశేషాన్ని గమనించవచ్చు.

సహజ పాండిత్యం కలిగి, సంగీతసాగరాన్ని ఈదిన గజ ఈతగాడై ఉండికూడా త్యాగయ్య "ఆ ధీరుడెవ్వడో" అనడంలో ఆయన సంస్కారం, వినమ్రత కనిపిస్తున్నాయి.

దీనికి భిన్నంగా నేటి గాయకులు కొందరు గండపెండేరాలు తొడిగించుకుంటూ ఆస్థానం పదవుల కోసం ఆరాటపడుతూ, రసహీనములైన తమ స్వీయ రచనలను ప్రాచుర్యంలోకి తెచ్చుకోవడానికి పాటుపడుతూ "నేను కొత్త రాగాలను కనిపెడుతున్నాను. నేను త్యాగయ్య అంతటి గొప్పవాణ్ణి" అని విర్రవీగుతూండడం జరుగుతోంది: ఇది నిజంగా బాధపడవలసిన విషయం.

— శ్రీ కొల్లూరి సత్యరామప్రసాద్ - కొలూరు.


# SAVE TAXES

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

(212) 762-7173

01945 1284





పి. మల్లిక్


HOME VIEWING HAPPINESS FROM

Hvi

Home Video (India) Pvt. Ltd.

FOR BEST QUALITY ORIGINAL

VIDEO CASSETTES

OF HINDI & REGIONAL FILMS

Sole Distributors for
North America:
N. SETHIA (N.Y.), INC.
310 Madison Av. Suite 704
New York, NY 10017.
(212) 557-1114/1115

0189S1284

# పనిమనిషి స్వగతం



ఎస్.కె.మూర్తి

ఎల్లొస్తానమ్మగారో ! ఆదెమ్మ కేక.

పనులన్నీ పూర్తిచేసి తొందరగా వెళ్ళిపోతున్న ఆదెమ్మ వైపు తీరుబడిగా చదువుకుంటున్న రామారావు పేపర్లోంచి చూసి.—

"ఏం ఆదెమ్మా!రాత్రి ఎవరిమీదో కేకలు వేస్తున్నావు?"

"ఉన్నాడుకదా ! అ ముదనష్టపోడు. ఆ అప్పలసోమి.ఆడితో." "పేటకి పెద్దమనిషి కదా ! అతనితో తగువేమిటి ?"

"ఆడా? ఆడా పెద్దమనిషి బావూ! మీరు కొత్తగా ఒచ్చినారుగదా: అందుకే ఆడి సంగతి మీకు తెలవదు."

"మొదట ఆడూ, మా యింటి మగాడూ మిల్లులో కలాసీలే బావూ! యీడు కలాసీ పని చేస్తూ, మిల్లు గుట్లన్నీ దొంగ యెదవలకి చెప్పి, రాతిరి ఆళ్ళు బస్తాలకి బస్తాలు దొంగిలించిన దాంట్లో సగం వోటా తీసిగొనేవాడు బావూ.యీడి పెళ్ళాంనేదా! అదో రాక్షసి నంజ. యీడు తెచ్చి పోస్తే పెద్దరికం దాంది. అది డబ్బు వడ్డీలకు వడ్డీలు తిప్పి, మడి చెక్కలకు మడిచెక్కలు కొన్నారు బావూ! అంతే కాదు. అది మిరపకాయల సావుకారు ఉందేవాడు. ఆడ్నిపడేసుగొని ఆడి డబ్బంతా లాగేసింది. ఆడేమో డబ్బంతా దీనికిపోయిసి, పకీరై పోయి యీ ఊరొదిలి పోనాడు. ఆ యిదంగా యీళ్ళు పెద్దోళ్ళయి పోనారు. యీళ్ళెలాంటి వోరో యీ పేటలో అందరికితెల్సు.డబ్బునోళ్ళు కదా ! అంచేత యీళ్ళని ఎవురూ, యేటీ అనలేరు. యీళ్ళిద్దరూ నాకు నీతులుసెప్తారా నాకేటి ? ఒంటికట్టంమీద బతికేదాన్ని. యీళ్ళ లచ్చెం నాకేటి ? అందుకే కడిగేసినాను."

"అసలింతకీ ఏం జరిగింది?"

"యీ రోజు ఎలచ్చనుకదా! నిన్న రోజు కనకయ్య బావు ఓటుకి 5 రూపాయలు యిమ్మని యీ అప్పలసోమికి యిచ్చినాడు. మా యింటిలో అయిదుగురంఉన్నాం.మాకు యిరవై అయిదు యివ్వాల. యీడేమో రు.15 యిచ్చి రు 10 ఉంచీసిగున్నాడు-యిలాఎంత సొమ్ము ఉంచుగున్నాడో. నేను నిలదీసి అడిగినాను. దాంతో ఆడు. ఆడిపెళ్ళాం నామీద కయ్యానికి ఒచ్చేరు. దాంతో నాకు చిర్రెత్తి ఆళ్ళని, ఆళ్ళ ఒంశాన్ని కడిగేసి ఎండబెట్టేసినాను. దాంతో ఆళ్ళు తోక ముడిసి యింటిలోకిపోనారు. ఊరుకున్నానా ఆ కనకయ్యబావుకాడకెళ్ళి యీళ్ళయవ్వారం సెప్పినాను- దాంతో అతనొచ్చి నాలుగు చీవాట్లేసి నా రు. 25 నాకిప్పించినారు."

"నీ భర్త నీకేమీ ఆస్తి మిగల్చ లేదా?"

"ఎందుకు మిగల్చ నేదూ !అయిదుగురు పిల్లల్ని, ఆడి ముసలి తల్లిని మిగిల్చి ఆడి మా నాన ఆడు ఎల్లి పోనాడు. కాని బావూ ! బతికినంతకాలం చాల కరట్టుగా బతికినాడు. కలాసీ పని సేసినా ఎప్పుడూ ఎవరికి ఏ అన్నేయం చేయనేదు. యీ అప్పలసోమి చెడ్డ పనులకి అసయ్యం యేసి మొగం మీదే ఉమ్మేసే వాడు బావూ. యీడంటేనే గొప్ప అసయ్యం బావూ ; యీడికి సిగ్గేటి. యీడికి డబ్బే పదానం. నా మగాడు అందరిదగ్గర గోవరవంగాబతికేవాడు. కాని యేటి నాబం. పగలంతా పనిచేసి అలిసిపోయేవాడు. రాత్రి నొప్పులు తగ్గడానికి చుక్కేసిగొనేవాడు. ఒంట్లో సత్తువుడిగేసరికి పని సేయనేక ఎసనం ఎక్కువై, దాంతోటే పోయినాడు. బెంగెట్టుగొని యింట్లో కూకుంటే పిల్లలికి గంజెవరుపోత్తారు.అందుకే దైన్నం తెచ్చిగొని మీలాంటోళ్ళ ఇళ్ళల్లో అంట్లు తోమి, పిల్లలకి, ముసిలిదానికి గంజి పోత్తన్నాను- పెద్దపిల్లలిద్దరికీనీ యిద్దరయ్యల చేతిలో పెట్టీసినాను— యింకా రెండోపి కాపురానికి యెళ్ళేలేము.పెల్లికోసం నాయుడోర్లు కాడ చేసిన అప్పులు తీర్చలేక యిద్దరి మగపిల్లల్ని ఆళ్ళ రెండిళ్ళ కాడ కంబారితనానికి ఎట్టీసినాను- ఆళ్ళు ఆళ్ళ ఒడ్డిల కింద తీసిగోగా మిగిత్తే యిస్తున్నారు లేకపోతేలేదు- ఆళ్ళ అప్పులు ఎప్పుడు తీరతాయో. ఆళ్ళ చెర ఎప్పుడు యిడుదలవుతాదో, ఆళ్ళు అందరినాగ సొతంత్రంగా ఎప్పుడు తిరుగుతారో అనేఆలోచిస్తుంటాను బావూ ! మీకు చెప్పకేం బావూ ! యిల్లు జరక్క ఆఖరిది అప్పిని కూడా పనిలో పెట్టీసినాను బావూ. దానికి నిండా పదేళ్ళు లేవు బావూ ! నా బాదలు ఎవురితో చెప్పుగోను బావూ !"

"ఆదెమ్మా! నీ కథంతా విన్నాను-కాని డబ్బు పుచ్చుగొని ఓటు వెయ్యడం తప్పు కదా! మంచి నిజాయితీపరుడు, మీ కష్టసుఖాలు తెలిసేవాడ్ని యెన్నుకుంటే మీ వార్డు బాగుపడుతుందికదా!"

"నిజమే! నా చిన్నప్పుడు మా అయ్య కూడా చెప్పేవోడు. మనకి సొరాజ్జంఒత్తాది, మన బతుకులలో బంగారం పండుతాది అని. నిజమే గావాల అని నేనూ సంబరపడేదాన్ని. అదే ఆశతో 35సంవత్సరాలాయ ఓట్లుయేసి యేసి యిసిగిపోనాను. కాని మా బతుకులికి బంగారం మరి రానేదు బావూ! మా యమ్మ అంట్లుతోమి నన్ను పెంచింది. నేను అంట్లు తోము కొని బతుకుతున్నాను చూత్తున్నారు కదా ? మా ఆకరు పిల్ల అప్పినికూడా పనిలో పెట్టీసినాను. అదికూడా దానిపిల్లల్ని, దాని పిల్లలు....

మా బతుకులన్ని అంట్లు బతుకులే అయినాయిగాని బంగారం బతుకు లవనేదుబావూ!

అందుకే ఆకరిదానికి గుడ్డ ముక్కలకేనా పనికొత్తాది కదాఅని ఆ డబ్బు తీసిగున్నాను. మంచో, చెడ్డో, యేటో—ఆఁ.... మాటల్లో పడి మరచిపోనాను. కాలేజీ గుమత్తా గారింటికి యెల్లాల. ఆలెస్సెం చేత్తే ఆ యమ్మ రంకేత్తాది. ఎల్లొత్తాను బావూ !"

మన కొత్త పొరుగింటావిడ ఎలా వుంది వదినా?"

"ఆఁ! ఆవిడ వయస్సు అరవై ఏళ్ళు.... చూడ్డానికి ఏభై ఏళ్ళ దానిలా కన్పిస్తుంది. కాని ఆవిడ అనుకుంటుంది తనకు నలభై ఏళ్ళేనని. అందుకే ముప్పై ఏళ్ళ దానిలా బట్టలు వేసుకొంటుంది. అయితే విచిత్రం ఇరవై ఏళ్ళ దానిలా మాట్లాడగలగడం!"

—చింతక్రింద ప్రసాదరావు, నిడదవోలు

WITH THE BEST COMPLIMENTS FROM:

VENKATA S. GORTI

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

నిజం సార్

ఒక ప్రఖ్యాత టైర్ల కంపెనీ వ్యాపార ప్రకటనలో యిలా వుంది— "జీవితంలో ఒకసారి మా టైరుని వేసుకుంటే చాలు. మళ్ళీ మళ్ళీ దీనినే కోరుకుంటారు."

For your dining pleasure

Visit

INDIA RESTAURANT

VEENA

(212) 672-0100

VEGETARIAN & NON-VEGETARIAN CUISINE

VEENA THALI ...ONLY $4.95

75-14 BROADWAY, ELMHURST

QUEENS, NEW YORK 11373

closed on mondays

(212) 672-0100

02845 0185

## దొంగకోళ్ళు

### "—హెడ్డూ, నీ హెడేక్ ఎట్లావుంది?"

"నీ కేసులెట్లా వున్నాయి గురూ. వేలు చూపిస్తున్నావా? వేళ్ళు చూపిస్తున్నావా గవర్నమెంటుకి" రెండు వేళ్ళు చూపుతూ అడిగాడు హెడ్ కానిస్టేబుల్ వీరాస్వామి.

"దిక్కుమాలిన వుద్యోగం — దరిద్రపు వుద్యోగం. నాకు తలనొప్పి అనుకో గురూ యీ వుద్యోగం — ఏం చెయ్యను? గతిలేదు" అంటుంటాడు మీగా స్వామి రైల్వే యిన్స్పెక్టరు. అందుకే హెడ్డు కన్పించినప్పుడల్లా 'హెడేక్' అంటుంటాడు రావు.

వీరాస్వామి, రావు కులాలు వేరైనా, మతాలు వేరైనా భావా లొక్కటి. ఆశయాలొక్కటే. నూటికి తొంభై పాళ్ళు ధర్మంగా పోవాలని తాపత్రయపడుతుంటారు.

ఒకే స్కూల్లో చదువుకున్నారు. ఒకే వీధిలోనే కాపురాలు కూడా. ఆ వేళ యిద్దరికీ విజయవాడ రైల్వే స్టేషనులో డ్యూటీ పడింది. ఇద్దరికీ కేసులు దొరకలా.

"గురూ! కేసులు. కేసులని ప్రాణం తీస్తారయ్యా పైవాళ్ళు! రోజూ ఎక్కడ దొరకుతారయ్యా. నా ప్రాణం నేనే తీసుకుని కేసెట్టుకోవాలి! నా జీతం డబ్బులతో నిజాయితీగా బతుకుదామంటే-మా బామ్మర్ది, మేనల్లుడు వచ్చి పడ్డారు నెలరోజులయింది. రోగానికి మందు పుచ్చుకుంటున్నారు. రోజూ మాంసం మస్తుగా కావాలంటారు. ఎక్కడిన్నుంచి తేను చెప్పు: నాకన్నీ వూరికినే వస్తాయని గోల! మా డిపార్ట్‌మెంట్‌లో ఎంత రిస్కో యెదవలకి తెలియదు?" అంటూ పాతబడిన నిత్యకష్టాలన్నీ పాత ధోరణిలోనే వెళ్ళబోసుకున్నాడు వీరాస్వామి.

"మా సుపీరియర్స్ మమ్మల్ని రోజుకు రెండు వేలు చూపించండి అంటారు: నువ్వన్నట్లు 'వేళ్ళు' చూపించాలి" తన బాధ మరోసారి వెళ్ళగక్కాడు రావు.

ఇంతలో వైజాగ్ నుంచి బండి రావటంతో యిద్దరూ డ్యూటీకి తయారయ్యారు. ఒక బోగీలో పదిమంది అప్పలమ్మలు. పదిమంది సింహాచలాలు. బియ్యం బస్తాలు. గంపల కోళ్ళతో గలగల మంటూ దిగడం. పారిపోయి అవతలి బండి యెక్కడం జరిగాయి: చివరికి ఓ పండు ముసలాడు. పదేళ్ళ కుర్రది పెద్ద గంపతో మిగిలారు. "ఏయ్ టిక్కెట్టేది? ఆ లగేజి ఏమిటి?" రావు.

"బాబ్బాబీబ్బదాడ్ని. నాకిదికొత్త. కూలిపని చేసుకుందామనొచ్చా ఒగ్గేయండి" దీనంగా అన్నాడు. కుర్రది బెదిరిపోయి ఏడుపందుకుంది.

"గురూ. ఇదేడుస్తోంది. నేనేదో చేశానని నా మీద కేసెడ్తారు. పారిపోతున్నా. దాన్ని సముదాయించు" అవతలికిపోయాడు వీరాస్వామి.

రావుకు ఆలోచన తట్టింది. "ముసలాడా. దాన్లో ఏమున్నాయి?"

"కోళ్ళు." వణుకు. భయం.

"ఆ తట్ట అక్కడ పెట్టి పొండి. ఇంకెప్పుడూ టిక్కెట్టు లేకుండా రావద్దు."

మాట పూర్తి కాకుండానే తట్ట వదిలేసి ముసలాడు. కుర్రదీ పరుగందుకున్నారు.

"వీరాస్వామీ! రా. ఆ కోళ్ళు చూడు—మా అబ్బెందరు చూస్తున్నాడు. అతనికి ఒకటిచ్చి. తక్కినవి తీసుకో. మీ బామ్మర్దిని మేపు."

తట్టలో గోనెసంచిలో చెయ్యి పెట్టగానే వీరాస్వామికి నాలుగు మంచంకోళ్ళు దొరికాయి!

"గురూ! మనకే హాండిచ్చాడు" రావుకు చూపిస్తూ గోల పెట్టాడు.

—అతోట విజయలక్ష్మి

---

### రెండు బోర్-డులు

ఒక సిటీ పార్కులో రెండు బోర్డులు యిలా తగిలించగా చూశాను.

ఈ పార్కులో గడ్డి పశువులకు మేపరాదు.

—నగర మునిసిపాలిటీ

ఈ బోర్డును లక్ష్యపెట్టవద్దు.

—పశువు


(212) 565-6516

OPEN 7 DAYS

**ALI APPLIANCES, INC.**

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

018431284



**Happy New Year Compliments of**

**Burra International, Inc.**

**Investment • Marketing • Consulting**

**7 West 18 Street**
**New York, NY. 10011**

028450185



CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

**NEETHA CORALS**
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

KNOW THY ROOTS

2. ADILABAD DISTRICT

Area: 16,133 Sq.Km.; Population: 1,638,130
Location: 77 47' - 80 Longitude; Latitude: 18 40' - 19 56'
Rivers: Godavari & tributaries, Kadam, Penganga, wardha, Pranahita.
Temp: Max: 78 C, Min: 24 C. Rainfall: 995mm;
Literacy: Junior Colleges-8, Degree Colleges-Boys & Girls-3,
Towns & Population: Adilabad,53,491; Bellampalli,44,651; Mandamarri,44,397; Nirmal,41,382; Manchiryala,32,468; Kagaznagar,18200; Kagaznagar outerlimits,33,670; Lacsettipeta,7,136; Sirpur,7,045; Sriramsagar Left Colony,6776; Sriramsagar second colony,1425; Bhaisa,23,118; Asifabad,10,000.
Power: 85,351 Kw.
Hospitals: Primary Health Centers: 12, Hospitals:14, Dispensaries:8, Indian Medicine: 39, Unani: 5, Homeopathy: 2.
Industries: Small Scale: 361, Heavy & Medium: 8, Capital: Rs. 810,000,000
Food Production: 236,000 tons
Specialities: Nirmal Paintings, Silk in Sirpur, Paper in Kagaznagar, Paper & Cement.

..........

3. CUDDAPAH DISTRICT

Area: 15,156 Sq.Km.; Population: 1,927,682
Location: Longitude 13 43'-15 14', Latitude 77 51'-79 29'
Rivers: Penna & tributaries: Chitravati, Kumudvati, Papagni, Sagileru, Cheyyeru, Gunjam
Temp: Max: Min: ; Rainfall: 686mm
Literacy: Junior Colleges-Govt. Boys-7, Girls-1, Private.Boys-22, Girls-1; Degree Colleges-Govt.Boys-7, Girls-1, Private-Boys-8, Girls-1; Homeopathy College-1.
Towns & Population: Proddatur,107,068; Cuddapah,103,146; Badvel,11,448; Kamalapuram, 9,872; Jammalamadugu,26,345; Pulivendala, 21,104; Rajampeta,19,930; Yerraguntla,11,768; Rayachoti,10,305; Nagireddipalli,8,568; Madhavaram,7,409; Dommaranandyala,7,148; Weparala,5,182.
Power:
Hospitals: Primary Health Centers:8, Hospitals: 9, Dispensaries:82, Indian Medicine: 84, Unani: 7, Homeopathy: 2.
Industries: Small Scale Industries: 983; Heavy & Medium: 12, Capital: Rs. 610,000,000.
Food Production: 205,000 Tons.
Specialities: Cement & Lots of Minerals.

PLEASE SEND YOUR COMMENTS AND LET US KNOW WHAT ELSE YOU WANT TO KNOW ABOUT YOUR DISTRIC[T]

KELLY'S VIDEO STOP INC.

Wholesale Electronics & Video Movies

565-2230
565-2118

76-10 Roosevelt Ave.
Jackson Heights, N.Y. 11372
Telex: 961533
Kelly's Video NYK

GREETINGS
FOR
THE TELUGU FINE ARTS SOCIETY
from

G O M A C H A N D R A

TRAVEL AGENT

Please contact me for all your domestic and international travel needs for excellent, courteous and efficient services at BARGAIN PRICES.

Telephone:

(212) 725-2496 11 A.M. - 5 P.M.

(212) 478-9208 7 A.M. - 9 A.M.

012451294

# సినిమా విశేషాలు

## ములక్కాడలో వ్యవహారం

వైద్యుడు-వాడికయితే బుద్ధిజ్ఞానం లేదు. నీకేమయిందే తెలివి· వెంటనే ఒక గెంటుగెంటివాకిట్లో పడుకోమనాలి. వాడితో నువ్వు తందనాలాడుతుంటావ్. ఆమె : పన్నెండయేదాకా వాకిట్లోనే పడుకున్నాడండి. బైట మంచుగా వుందని లోనికొత్తానన్నాడండి. నేనిదంతా నిజమేనని నమ్మానండి. చివరకు చూస్తే ఈ మనిషి... అమ్మో .... నొప్పి. భర్త : ఏమే నీబుద్ధి చూపించుకొన్నావ్‌! నాతప్పేమీ లేదు. రాత్రి అన్నం పెట్టినపుడు యిది ములక్కాయ పులుసు ఏసుకో .... ఏసుకో అని పోసేసింది. వైద్యుడు-ములక్కాయి·.... యిదిగో .... నీకేమైనా జ్ఞానం వుందా.... నేనే అణ్ణి దూరముగా పడుకోమన్నాను. నువ్వేమో ములక్కాయ పులుసేసి పెట్టావ్. ములక్కాయ పులుసు తిన్న మగాడు వూరికే వుంటాడా ? ఏదో పెళ్ళయిన కొత్తలో అయితే ఫరవా లేదు ....ఏం మనిషో ?

చాటు నుంచి ఈ మాటలన్నీ వింటున్న హీరోయిన్ ప్రమీల ఇలా అనుకుంది "ఓహో ములక్కాయలో ఇంత వ్యవహారం వుందా! బలే.... బలే అనుకుంటూ ఇంటికి వచ్చి ములక్కాడ ఇగురు, ములక్కాడ వేపుడు, ములగాకుకూర...ములక్కాడ పులుసు గబ గబా తయారు చేసింది. మాస్టారు-ఏంటి? అంతా ములక్కాడల మయంగా వుందే ....? ప్రమీల ములక్కాడ వండి చంటాడికి వాసన చూపిస్తే మంచిదని వైద్యుడు చెప్పాడు .... అందుకే అన్నీ ములక్కాయలతో వండా ....! నేను వాడికి వాసన చూపిస్తాను. మీరు తినండి" అని మొత్తం భర్త చేత తినిపించింది ఆ రాత్రి భర్త మంచం మీద అటు ఇటూ దొర్లుతున్నాడు. అది చూచిన ప్రమీల "యింకా నిద్ర పట్ట లేదనుకుంటా" అన్నది. మాస్టారు-ఔను! ఎప్పుడూ పడుకోగానే నిద్ర పట్టేది. .... ఈ రోజు ఒక మాదిరిగా వుంది .... ఏమిటో .... ప్రమీల-ఒక మాదిరిగానా అంటే? అంటే ఏమిటి? మాస్టారు-ఏం లేదు. కొంచెం ఉక్క పోస్తోంది. అంతే (ఇంతలో చంటాడు లేచిఏడుపు మొదలుపెట్టాడు.) ప్రమీల-ఏమయ్యా చంటాడు ఏడుస్తుంటే విన పడటంలా? లేచి ఆడించకూడదూ? మాస్టారు- ఏం నాకు చెప్పకపోతే నువ్వాపని చెయ్యొచ్చుగా .... నేను ఇప్పుడు లేవ లేను. ప్రమీల-ఇలా పడుకునే పాటపాడు చంటాడు నిద్ర పోతాడు సరే ... నేనైనా ఒక పాట పాడనా! మాస్టారు-ఏదో ఒకటి చెయ్యి (లాలి పాట మొదలెట్టింది ప్రమీల.) ఇది లాలి పాట కాదు మరో విధమైన పాట ...అన్నాడు భర్త ప్రమీల- అది వాళ్ళ వాళ్ళ మనసును బట్టి వుంటుంది. చంటాడు ఏడుపు ఆపేశాడుకదా !



రెండు జళ్ళలో ఒక వయ్యారం

అంటూ "కళ్ళు తెరవరా సామీ... నన్నే పిలవరా సామి నేతాళలేనురా-వచ్చాను నిన్నే నమ్మి" పాడింది ప్రమీల. ఏ. వి. యమ్. ప్రొడక్షన్స్ వారి "వద్దంటే పెళ్ళి" చిత్రంలోనిది ఈ సన్నివేశం. మాస్టారుగా కె. భాగ్యరాజ్ కథానాయిక ప్రమీలగా నూతన తార ఊర్వశి నటించారు కె భాగ్యరాజ్ కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్రంలో దీప ఒక ముఖ్యపాత్రలోనటిస్తున్నది. సమర్పణ శ్రీ సారధీ స్టూడియోస్, సంగీతం-ఇళయరాజా ఛాయ- అశోక్ కుమార్. తెలుగులో మాటలు, పాటలు-రాజశ్రీ. నిర్మాతలు-కుమరన్, శరవణన్, బాలసుబ్రమణ్యన్. విడుదల- నవయుగ. శ్రీ భాగ్యరాజ్ ఈ యేడు సారధీ స్టూడియోస్ ద్వారా ఒక తెలుగు చిత్రాన్ని అందించుతారుట కుటుంబ నియంత్రణ సందేశంతో తమిళంలో ఒక చిత్రాన్ని అందించుతారుట, పూర్ణిమాజయరాంతో ఆయన వివాహం అయిన తర్వాత ఈ రెండు చిత్రాలు ప్రారంభమవుతాయి.

## సాయంకాలం సాగర తీరం.

"సాయంకాలం సాగర తీరం, నా చెలి ఒళ్ళో చలి సందళ్ళు" ఈ పాట క్రియేటివ్ కమర్షియల్స్ నిర్మాత కె. ఎస్. రామారావు ప్రారంభించిన "విజేత" చిత్రం కోసం రికార్డుచేశారు. చిరంజీవి, సుహాసిని, విజయశాంతి, రావు గోపాలరావు, గొల్లపూడి మారుతీరావు, ప్రతాప్ పోతన్, రాజేంద్రప్రసాద్ స్మిత యీ చిత్రంలో నటించుతారు. కథ - యండమూరి వీరేంద్రనాద్ ; మాటలు-సత్యమూర్తి పాటలు- వేటూరి సుందరరామమూర్తి సంగీతం-ఇళయరాజాఛాయ-లోక్‌సింగ్ దర్శకత్వం-కె. కోదండరామిరెడ్డి. —ఏ. యస్. అవధాని

ఈ సంచిక నుండి వీలైనప్పుడు యిలాంటి సినిమా విశేషాలు ప్రచురింపబడుతాయి. మీ అభిప్రాయాలు మాకు కావాలి. అలాగే మీరు మీ రచనలను పంపియండి. కలం, కాగితం రెండూ పట్టుకుంటే రచన అయిపోతుంది. మీ పిల్లల చేత కూడా వ్రాయించండి పిల్లల పుట్టిన రోజులూ విశేషాలు కూడా మాకు కావాలి. పంపించండి

—— సం॥


# DOCTORS & DENTISTS

ALWAYS WANTED TO OWN A COMPUTER TO MANAGE YOUR PRACTICE!

OUR MEDIPAX IS THE ANSWER, AT AN AFFORDABLE PRICE TO DO

* PATIENT BILLING, INSURANCE CLAIMS & CROSS-BILLING
* DAILY, MONTHLY & YEAR-TO-DATE FINANCIAL REPORTS
* STATISTICAL REPORTS BY PROCEDURES & DIAGNOSTICS
* AGING OF PATIENT BALANCES & A LOT LOT LOT MORE!!!

AT THE TOUCH OF A FINGER AND IS AS EASY AS "ABC" TO USE.

OR CUSTOMIZE MEDIPAX TO SUIT YOUR PRACTICE & SPECIALITY

WE GUARANTEE ON SITE SERVICE FOR OUR SOFTWARE.

MEDIPAX SOFTWARE RUNS ON THE POPULAR IBM MICRO COMPUTERS

FOR A FREE DEMONSTRATION AT YOUR PREMISES

CALL

201-287-3163 201-561-5491 201-787-6318

## MICROPAX INC.,

101 RODAK CIRCLE, EDISON, NJ 08817

03845 0285

Answere to questions on page no. 9.

1. Shakespear has 36 plays and dramas(completed) to his credit.
2. 'Comedy of Errors'. Could you guess it correctly ?
3. Ostrich lays the biggest egg in the bird kingdom. They are about 3½-4 lbs in weight and are about 6" long. It takes at least 40 minutes to make a 'hard boiled egg' with them. They can easily resist or carry upto 280 lbs on them without cracking ! So, if you are less than 280 lbs and can sit slowly (without a bang !) then you may not spoil your pants by sitting on them ! The shell of the egg is fairly thick too.
4. Most calculations have shown that the height of Niagara Falls is about 176 to 180 feet. Year by year, slowly and steadily it is reducing.
5. Statue of Liberty ! As you know, the Statue of Liberty is on Ellis island in New York Harbor area, and is now undergoing renovation.
6. Ulyanov !
7. Genoa.
8. Lake Michigan.
9. Will Durant, the famous historian and his wife Ariel. They studied 110 centuries of world history and wrote 11 volumes of "The Story of Civilisation". The 10th volume, called "Rousseau and Revolution" got Pultzier Prize. Duran says "The things men do today are the same that the Greeks and Romans did - the instruments are different, but the ends are same !".
10. Miranda Warnings, started in 1966, are those that are recited by an arresting officer :"You are under arrest for ..... You have the right to remain silent and need not answer any questions without the presence of your attorney; and anything you say, may be used against you; and in case you can not afford to have a lawyer, we will provide with one.."etc.
11. On 18th June 1815. This battle gave a conclusive victory for British over French/Napoleon troops and Napoleon was captured and humiliated. He was sent to the island Elba as a prisoner. Napoleon was supposed to have said "Able was I ere I saw Elba". (This is the longest single sentence whose mirror image is the same as the original sentence).
12. Utah, Colarado, New Mexico, and Arizona.
13. Erie canal connects Albany with Buffalo and Lake Erie with Hudson river.
14. Ancient Romans used to call the ordinary people as "Plebs" or "Plebians" and the ruling people as "Patricians".
15. Death Valley in California, where the average yearly temp. is 94 F; and in summar, it can go upto 134 F.
16. Arkansas !
17. South Dakota. Mount Rushmore is the mountain where 4 of US presidents faces have been sculptured.
18. Benjamen Franklin and John Adams.
19. William T Sherman. One particular type of tank is named after him.
20. Of course, who else but Julius Caeser !

Ancient Roman carriages that operated like taxis had "meters"!. They were equipped with pebbles which dropped automatically into a receptacle on the completion of one full turn of the wheel; and customers were charged on the basis of the pebbles that dropped !

The first overland mail (postal) service in USA (more specifically from New York) was started on 1.22.1672. At that time, the population of New York was about 5000 and the first service of mail, was to Boston. Prior to that, for about 100 years, there used to be a voluntary system of delivery, nicknamed as 'Coffee House' delivery.

Benjamin Franklin was Postmaster of Philadelphia, starting from 1737, later Deputy Postmaster General from 1753 to 1774.

# తెలుగు కళా సమితి

సగర్వంగా సమర్పించు

# వనవిహార కార్యక్రమము

**AUGUST 26, 1984; SUNDAY; 11 A.M; ఆగష్టు 26, 1984, ఆదివారం, 11 గంటలకు**

**at BEAR MOUNTAIN PARK, NEW YORK BY POPULAR DEMAND**

పిన్నలకు, పెద్దలకు - ఆటలు, పాటలు, రకరకములయిన గేమ్స్, బోటు షికారులు మొదలయినవి. జూలై 7న యువజనుల వనవిహారము ఎంతో బాగుందని, మళ్ళీ యింకో సారి మన తెలుగు కళా సమితి కుటుంబముతో జరగాలని పాల్గొన్నవారు అనుకున్నారు. సభ్యుల ఉత్సాహమే మనమందరిదీ కదా: ఎక్కువ సంఖ్యలలో పాల్గొనండి. మీ దగ్గరున్న out door games అన్నీ పట్టుక రండి.

POT LUCK Lunch : మీకే గాక మరిద్దరికి సరిపోయేటట్టు పట్టుక రండి.

DIRECTIONS: From Manhattan & Queens: George Washington Bridge to Palisades Parkway North Or Tappan zee Bridge to Palisades Parkway North; From New Jersey: Turnpike North or Route 46 East towards George Washington Bridge to Palisades Parkway North at Ft.Lee; Garden State Parkway North to New York Thruway (87 South) to Palisades Parkway North.ON PALISADES PARKWAY NORTH YOU SEE SIGNS FOR BEAR MOUNTAIN PARK. AFTER THE SIGN 1ST RIGHT TURN, AFTER ¼ MILE SEE BEAR MOUNTAIN PARK INN. PARKING LOT ON RIGHT. WE ASSEMBLE HERE AT AT 11 A.M. If you are lost call the Inn (914) 786-2731 for directions. It takes about 1½ hours from New York City and Mid-Jersey.

For Further Information: (201) 267-1764, (212) 886-4647, (201) 873-2420 (201) 328-0759, (201) 251-8326, (201) 251-3945, (201) 445-3279, (201) 780-2292.

---


WITH THE BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

## 36-51 MAIN STREET, FLUSHING, N.Y.

**Monday-Friday 9:30 A.M.-9:00 P.M.**
**Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.**

**353-5000**

**FROM STORE TO FLOOR IN JUST ONE DAY**

## On Sale

**OVER 50,000 SQ. YDS. IN STOCK**

**INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.**

SPECIAL SALE ITEMS EVERY WEEK

10% REDUCTION WHEN YOU BRING THIS AD

CALL: Mr. ALI REZWANI